తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

**26 సెప్టెంబర్ 2026**

- నిజం నిష్పక్షపాతం
- సమాజం కోసం
- 24/7 వార్తలు
- డిజిటల్ యుగం
- సత్యం మా లక్ష్యం

# RRB NTPC UG ఆన్సర్ కీ విడుదల

## సెప్టెంబర్ 30 వరకు అభ్యంతరాలకు అవకాశం




**హైదరాబాద్, సెప్టెంబర్ 25:**
రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు (RRBs) NTPC అండర్‌గ్రాడ్యుయేట్ CEN 07/2025 కు సంబంధించివి CBT-2 అన్సర్ కీ, రెస్పాన్స్ షీట్‌ను విడుదల చేనాయి.

సెప్టెంబర్ 17న నిర్వహించిన CBT-2 పరీక్షకు పొజరైన అభ్యర్థులు తమ ప్రశ్నపత్రం, ఎంచుకున్న సమాధానాలు, అధికారిక అన్సర్ కీని సంబంధిత RRB అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవచ్చు.

ఇండియన్ రైల్వేలోని వివిధ జోన్లలో 3,058 అండర్‌గ్రాడ్యుయేట్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేప్టబార్కు, అన్సర్ కీ అధారంగా అభ్యర్థులు తమ మార్కులను అంచనా వేసుకోవచ్చు.

**అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు నిర్దీత విధానంలో ఆన్‌లైన్‌లో ఆధారాలతో అభ్యంతరాలు నమోదు చేయవచ్చు. సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఉంది.**

# 544 లెక్చరర్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్

## డిగ్రీ కళాశాలల్లో ఖాళీల భర్తీకి టిజీపీఎస్సీ కసరత్తు



TELANGANA STATE PUBLIC SERVICE COMMISION
TSPSC
తెలంగాణ ప్రజాసేవా కమిషన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:**
తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ కసరత్తు చేస్తోంది. అధ్యాపకులు 491, లైబ్రేరియన్లు, 24, ఫిజికల్ డైరెక్టర్లు 29 కలిపి మొత్తం 544 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.
ఈ పోస్టుల భర్తీకి గతంలో 2022 డిసెంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, అర్హతలు, యూజీసీ నిబంధనలకు సంబంధించివి అభ్యంతరాలతో ప్రక్రియ నిలిచపోయింది.
ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 12న జీఓ-4 జారీ చేసింది. కొత్త విధానంలో అకడమిక్ ప్రతిభకు 50 మార్కులు, రాత పరీక్షకు 40, ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించి మొత్తం 100 మార్కుల ప్రాతిపదికన ఎంపిక చేపట్టనున్నటు సమాదారం.

| అధ్యాపకులు | లైబ్రేరియన్లు | ఫిజికల్ డైరెక్టర్లు | మొత్తం |
|---|---|---|---|
| 491 | 24 | 29 | 544 పోస్టులు |

# కప్పట్రాళ్ల యువకుడి రికార్డు

## ఫ్యాక్షన్ నీడల్లో పెరిగి.. నీట్‌లో సత్తా చాటి.. ఎంబీబీఎస్ సీటు




**కర్నూలు:**
కప్పటాళ్లకు చెందిన యువకుడు ప్రవీణ్ కుమార్ నీట్‌లో సత్తా చాటాడు. తొలి ప్రయత్నంలో విఫలమైనా పట్టువదలకుండా మళ్లీ ప్రయత్నించి 508 మార్కులు సాధించాడు.
ఆలిండియా స్థాయిలో 79,668వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 2,255వ ర్యాంకు సాధించి కడప రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సంపాదించాడు.

## ఎస్పీ ఆకే రవికృష్ణ స్ఫూర్తితో..



పదేళ్ల క్రితం కప్పటాళ్ల గ్రామాన్ని అప్పటి కర్నూలు ఎస్పీ, ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణ దత్తత తీసుకున్నారు, పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి యువతను ప్రోత్సహించారు.

ఆ ప్రోత్సాహంతో రవికుమార్–భవానీ దంపతుల కుమారులు ప్రవీణ్, జస్వంత్ చదువులో రాణించారు. ప్రవీణ్ ఎంబీబీఎస్ సీటు సాధించగా, జస్వంత్ నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించాడు.